ముంగిమడుగులో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ నాగరాజు

తడిసిన ధాన్యం బస్తాల తరలింపు

'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన

నర్సింహులపేట, మే 18: కొనుగోలు కేంద్రంలో అకాల వర్షానికి తడిసిన ధాన్యం బస్తాలను మిల్లులకు తరలించారు. కాంటా పెట్టిన తర్వాత తరలించకపోవడంతో బస్తాలు తడిసి మొలకెత్తిన విషయం శనివారం 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితం కాగా అధికారులు స్పందించారు. కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ ఆదేశించగా తహసీల్దార్ నాగరాజు మండలంలోని ముంగిమడుగు, వంతడపల గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను శనివారం పరిశీలించారు. ధాన్యం బస్తాలను మిల్లులకు తరలించారు. వంతడపలలో ధాన్యాన్ని కాంటా పెట్టించారు. రైతులు ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఏపీఎం వీరన్న ఉన్నారు.

భూమిపూజలో పాల్గొన్న భక్తులు

పంబారట్టు స్టేజీ నిర్మాణానికి భూమి పూజ

కేసముద్రం, మే 18: మండలంలోని కేసముద్రం విలేజీ పెద్దచెరువులో పంబారట్టు స్టేజీ నిర్మాణానికి శనివారం అయ్యప్ప భక్తులు భూమి పూజ చేశారు. ఏటా అయ్యప్ప మాల ధరించిన స్వాములు చెరువులో పంబారట్టు నిర్వహిస్తారు. ఇందుకు స్థానిక వ్యాపారుల సహకారంతో స్టేజీ నిర్మిస్తుంటారు. జడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, ప్రధాన తంత్రి విష్ణునారాయణ, అయ్యప్ప కమిటీ సభ్యులు ఓలం చంద్రుడు, పోలెపల్లి యాకుబ్ రెడ్డి, బోగోజు నాగేశ్వరాచారి, సంకపల్లి జనార్ధన్‌రెడ్డి, చిలంచర్ల సతీష్, గాంధీ వెంకట్‌రెడ్డి, తరాల సంపత్, కొత్తపల్లి శేఖర్, పోలెపల్లి తిరుపతి రెడ్డి, కీర్తి సుధాకర్, ఎన్నమల ప్రభాకర్, తోట రమేశ్, కముటం శ్రీరంగం, పొదిల నర్సింహారెడ్డి, పోలెపల్లి వెంకట్‌రెడ్డి, కీర్తి సురేందర్, చింత నాగేశ్వర్‌రావు, కురెల్లి సతీష్, లక్కాకుల సత్యనారాయణ, మాసాడి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, ఈదులపూసపల్లి కావురస్తులగు శ్రీ మహమ్మద్ జహంగీర్ బేగ్, తండ్రి: షరీఫ్ బేగ్, నివాసం: గ్రామము ఈదులపూసపల్లి, మండలం మహబూబాబాద్, జిల్లా: మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిష్టర్ విక్రయ దస్తావేజు నం. 1911/2024, తేది: 15-02-2024 మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిష్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికైనా ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (7) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై పై కంపెనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

షెడ్యూలు ఆస్తి: మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, ఈదులపూసపల్లి రెవిన్యూ పంచాయతీ పరిధిలోని ఇ.నెం. 2-40/A, RCC గృహ విస్తీర్ణం: 240.50 చ.గ.ల సమము 201.08 చ.మీ.లు గల దానికి హద్దులు: తూర్పు: పంట కాలువ మరియు ప్రపోజుడు రోడ్డు, పడమర: 20 ఫీట్ల వైడ్ రోడ్డు, ఉత్తరం: నర్సయ్య గారి గృహము, దక్షిణం: ఎండి. కమల్ బేగ్ గారి ప్లాట్.

తేది. 18-05-2024

ఇట్లు: **బి. ఆనంద్ కుమార్,** అడ్వకేట్, మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.

PUBLIC NOTICE

That my client Smt. Jailal Mandalapu W/o Satyanarayana, R/o, Palugubodu Thanda, Kampalle, Kuravi, Mahabubabad is the absolute owner and possessor of the Agricultural land admeasuring Acrs 0.11 gts. in Sy.No. 223/A/3/2/2, situated at Kampalle Village, Kuravi Mandal, Mahabubabad District having pursed the same under Registered Sale deed dt. 18-03-2021 from Banotha Ramesh Naik S/o. Banotha Balaji Naik and since the date of purchase my client Smt. Jailal Mandalapu is in actual and physical possession of the same.

My client further represent that some of the persons are trying to alinate the same in favour of the third parties by mis-leading and mis-representing the true facts, and without having any right or title or Possession over the above said property. If any person or persons or entered into any sale transaction in respect of the above said property which is illegal and un-lawful, they will not get any right or title over the same and they are doing at their own risk.

Therefore general public is hereby informed that not to enter into any sale transaction in respect of Agricultural land admeasuring Acers 0.11 gts. in Sy.No. 223/A/3/2/2, situated at Kampalle Village, Kuravi Mandal, Mahabubabad District.

Sd/- **V. THRIMURTHULU**
Advocate - Hyderabad.
Cell : 9246165838

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★ప్రముఖ బుక్ పబ్లికేషన్‌లో పని చేయుటకు లేడీ టీచర్ ట్రైనర్స్ (3) కావలెను. డిగ్రీ, ప్రీ ప్రైమరీ/ ప్రైమరీ భోధన అనుభవం, జర్నీ ఇష్టం ఉండాలి. కమ్యూనికేషన్ స్కిల్స్. M. 7382733795, Wgl.
NTW-00

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327714

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

- ప్యాకెట్లపై ఆకర్షణీయమైన ఫొటోలు, ఆఫర్లు చూసి మోసపోవద్దు
- నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేసుకోవాలి
- రైతులకు వ్యవసాయ అధికారుల సూచన

విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు తప్పనిసరి

దుకాణాల్లో ఉన్న వివిధ రకాల విత్తనాలు

నకిలీ విత్తనాలతో వేసిన మిరప మొక్కలను చూపుతున్న రైతు(ఫైల్)

నర్సింహులపేట, మే 18 : వానాకాలం సాగుకు సన్నద్ధమవుతున్న రైతులు విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు తప్పనిసరి పాటించాలి. లేకపోతే మొదటికే మోసం వస్తుంది. ప్యాకెట్లపై ఆకర్షణీయమైన ఫొటోలు, ఆఫర్లు చూసి మోసపోవద్దు. నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేసుకోవాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. వివిధ పట్టణాలకు కంపెనీల వారు కార్లలో తీసుకొచ్చి ఆఫర్ల పేరుతో మోసాలు చేస్తున్నారని, వారితో అప్రమత్తంగా ఉండాలి, లేకుంటే తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందంటున్నారు. స్థానికంగా తెలిసిన, ప్రభుత్వ గుర్తింపు పొందిన దుకాణాల్లో మాత్రమే విత్తనాలు కొనాలంటున్నారు. కొందరు వ్యాపారులు తక్కువ ధరకే నకిలీ, నాణ్యత లేని విత్తనాలు అంటగట్టే పనిలో ఉంటారని, అవి గమనించకపోవడంతో రైతన్నలు ఏటా నష్టపోతున్నారని తెలిపారు. ముఖ్యంగా పత్తి, మిరప, మక్కజొన్న, వరి, కూరగాయల విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో అప్రమత్తంగా వ్యవహరిస్తే అధిక దిగుబడులు సాధించి లాభాలు పొందవచ్చని సూచిస్తున్నారు. 'గుర్తింపు ఉన్న దుకాణం నుంచి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలి. విత్తనాలు కొన్న అనంతరం దుకాణం నుంచి తప్పనిసరిగా రశీదు తీసుకోవాలి. విత్తనాలు ఏ సంస్థకు చెందినవో ప్యాకెట్‌పై ఉన్న లేబుల్, లాట్ నంబర్‌ను రశీదుపై నమోదు చేసుకొని, వాటిని భద్రపర్చుకోవాలి, తొలుత విత్తనాలు మొలకెత్తే శాతాన్ని ప్యాకెట్‌పై చూసుకొని కొనాలి. దుకాణాలు, గ్రామాల్లో నకిలీ విత్తనాలు అమ్మితే వెంటనే వ్యవసాయ అధికారులకు సమాచారం అందించాలి.

మిరప విత్తనాలు నాటుతున్న కూలీలు(ఫైల్)

తక్కువ ధరలను నమ్మొద్దు..

వర్షాలు పడితే చాలు రైతుల హడావుడి మొదలవుతుంది. ఫర్టిలైజర్లు లేదా గ్రామాల్లో అనుమతులు లేకుండా నిర్వహించే దుకాణాలతోపాటు కొందరు నకిలీవిత్తనాలు అంటగడుతున్నారు. వారి మాటలు నమ్మి మోసపోవద్దు. రైతుల అమాయకత్వాన్ని అదునుగా భావించి వ్యాపారులు నకిలీ విత్తనాలు అంటగట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. తక్కువ ధరలకు ఇస్తుండడంతో నాణ్యతలేని విత్తనాలైనా సరే కొనుగోలు చేసేందుకు సిద్ధమవుతారు. చిన్నచిన్న జాగ్రత్తలు పాటిస్తే నకిలీ విత్తనాల బారిన పడకుండా రైతులు మోసపోకుండా ఉండే అవకాశం ఉంది. దిగుబడి బాగా వచ్చిందని ఫొటోలు చూపించి, ఆఫర్ల ఆశ చూపి వివిధ పట్టణాలకు కంపెనీ వారు రైతులను తీసుకపోవడం, గ్రామాల్లో తిరుగు తూ విత్తన ప్యాకెట్లు బుక్ చేసుకోవడం వంటి వాటికి దూరంగా ఉండడం మంచిందని వ్యవసాధికారులు పేర్కొంటున్నారు.

సలహాలు, సూచనలు పాటించాలి

వర్షాకాలంలో పంటలను సాగు చేసే రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు తప్పనిసరిగా పాటించాలి. విత్తనాలు కొనుగోలు సమయంలో నాసి రకమా..? అనేది చూసుకోవాలి. ఎక్కడైనా కల్తీ విత్తనాలు విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి వస్తే సమాచారం అందించాలి. నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి మోసపోవద్దు.

- శోభన్‌బాబు, ఏడీఏ, మరిపెడ



కాయలు లేని నకిలీ టమాట విత్తనాలతోట (ఫైల్)

విత్తనాలపై అవగాహన ముఖ్యం

విత్తనాలపై రైతులు అవగాహన పెంపొందించుకోవాలి. కొన్న ప్యాకెట్లలో ఉన్న విత్తనాలు ఎంత శాతం మొలకెత్తుతాయో చూసుకోవాలి. రసీదులు, ప్యాకెట్లను భద్రపర్చుకోవాలి. అనుమతి ఉన్న దుకాణాల్లో విత్తనాలు కొనాలి. ఎరువుల దుకాణాల యాజమాన్యాలు కల్తీ విత్తనాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే కఠిన చర్య తీసుకుంటామని వ్యవసాయాధికారులు పేర్కొంటున్నారు రైతులు ఒకటికి రెండుసార్లు పరిశీలించి నాణ్యమైన విత్తనాలు కొనాలి.

అదనపు ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలి

గార్ల, మే 18: మండల కేంద్రంలోని అదనంగా మరో ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని తహసీల్దార్ రవీందర్‌కు సీపీఎం నాయకులు శనివారం వినతిపత్రం అందజేశారు. మరో ఆధార్ సెంటర్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సీపీఎం నాయకులు కందునూరి శ్రీనివాస్, భూక్యా హరినాయక్, వెంకటేశ్వర్లు, వీరస్వామి, లోకేశ్వరావు, సత్యం, రామకృష్ణ, వీరభద్రం, నాగరాజు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలకు 12కేంద్రాలు

కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

మహబూబాబాద్, మే 18: గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలు వచ్చే నెల 9న జిల్లాలోని 12 కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ తెలిపారు. టీఎస్పీఎస్సీ చైర్మన్ మహేందర్‌రెడ్డి శనివారం హైదరాబాద్‌లోని టీఎస్పీఎస్సీ కార్యాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలు, డీసీపీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహబూబాబాద్ కలెక్టరేట్ నుంచి అద్వైత్‌కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో గ్రూపు-1 ప్రిలిమినరీ పరీక్షలకు మొత్తం 4,412 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని, అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు కృషి చేయాలని చెప్పారు. ఏఎస్పీ జోగుల చెన్నయ్య, మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీవోలు అలివేలు, నర్సింహారావు, ఆర్‌సీఓ శ్రీనివాసరావు, ఇంటర్మీడియట్ అధికారి సత్యనారాయణ, డీఎంహెచ్‌వో కళావతి బాయి, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ నరేశ్, ఆర్టీసీ ఎండీ శివప్రసాద్, తొర్రూరు ఎమ్మార్వో వినోద్, పోస్టల్ శాఖ అధికారులు, కలెక్టరేట్ పరీక్షల విభాగం పర్యవేక్షకులు భద్రకాళి, సిబ్బంది అనురాధ, భరత్ పాల్గొన్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

టీఎస్‌కు బదులు టీజీగా మార్పు

మహబూబాబాద్, మే 18: టీఎస్‌కి బదులు టీజీగా మార్చుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసిందని కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ శనివారం తెలిపారు. ఈమేరకు ప్రభుత్వ రంగ సంస్థలు, అధికారుల శాఖలు, ఏజెన్సీలు పేరులో టీఎస్‌కి బదులు టీజీగా నమోదు చేయాలని పేర్కొన్నారు. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్ర అబ్రివేషన్స్‌గా సూచించే టీఎస్ స్థానంలో టీజీని వినియోగించుకునేందుకు అనుమతిస్తూ కేంద్ర ప్రభుత్వం గెజిట్ జారీ చేసినట్లు తెలిపారు. మార్చిలో వాహనాల రిజిస్ట్రేషన్స్‌కు అనుమతులు రాగా, తాజాగా అన్ని ప్రభుత్వ వ్యవహారాల్లో టీఎస్‌కు బదులు టీజీగా మార్పు చేసి వినియోగంలోకి తేవాలన్నారు.

బొజ్జన్నపేట శ్మశానవాటిక వద్ద ఉన్న ఇసుక డంప్‌లు

రాత్రి వేళ ల్లో ఇసుక అక్రమ రవాణా

నర్సింహులపేట, మే 18: మండలంలో ఇసుక అక్రమ రవాణా ఆగడంలేదు. కొందరు అధికారులు అక్రమార్కులకు సహకరిస్తుండడం వల్లే ఇసుక దందా యథేచ్ఛగా సాగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మండలంలోని జయపురం, కౌసల్యదేవిపల్లి, బొజ్జన్నపేట, కొమ్ములవంచ గ్రామాల్లోని ఆకేరువాగులోని ఇసుకను రాత్రి అయ్యిందంటే డంపుల వద్దకు తరలిస్తున్నారు. ఈ విషయం సంబంధిత అధికారులకు తెలిసినప్పటికీ పట్టీపట్టనట్లుగా వ్యవరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇసుక అక్రమ రవాణాదారులు రాత్రి వేళల్లో బాలురతో ఇసుక లోడింగ్, ట్రాక్టర్ డ్రైవింగ్ సైతం చేయిస్తున్నట్లు చెబుతున్నారు. తహసీల్దార్ నాగరాజును వివరణ కోరగా ఇసుక తరలింపు అనుమతులు ఎవరికీ ఇవ్వలేదని, అక్రమ రవాణా చేసే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

అందుబాటులో సబ్సిడీ జీలుగ విత్తనాలు

నెల్లికుదురు, మే 18: వ్యవసాయశాఖ ద్వారా సబ్సిడీపై రైతులకు జీలుగ విత్తనాలు అందిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి నెలకుర్తి రవీందర్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో శనివారం సబ్సిడీపై జీలుగ విత్తనాల పంపిణీని ఆయన ప్రారంభించిన మాట్లాడారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి పొందడానికి రైతులు పచ్చిరొట్ట విత్తనాలను వేసుకోవాలని, భూసారం పెరిగేందుకు పచ్చిరొట్టను భూమిలో కలియదున్నాలని సూచించారు. మండల కేంద్రంలోని ఆగ్రోస్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో ఈ విత్తనాలు లభిస్తాయని తెలిపారు. 30 కిలోల జీలుగ విత్తనాల బస్తా సబ్సిడీపై రూ.1,116, 40 కిలోల జనుము బస్తా రూ.1,448 చెల్లించి తీసుకోవచ్చని చెప్పారు. విత్తనాల కోసం పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్ జిరాక్స్‌లను తీసుకెళ్లాలని సూచించారు. ఏఈవోలు, నిర్వాహకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలి

కేసముద్రం, మే 18: నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్య ఓటు వేసి గెలిపించాలని జడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి కోరారు. మహబూబాబాద్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశానికి కేసముద్రం నుంచి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్‌కు చెందిన వారు చట్టసభల్లో ఉంటేనే తెలంగాణ సమస్యలపై కొట్లాడుతారని తెలిపారు. ఉద్యోగ దరఖాస్తు ఫీజును రద్దు చేసి, ఉచితంగా స్వీకరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ దరఖాస్తులకు రూ.వెయ్యి చొప్పున తీసుకొని నిరుద్యోగులను మోసం చేశారని తెలిపారు. మోడెం రవీందర్‌గౌడ్, గొల్లపల్లి వీరస్వామి, నీలం దుర్గేశ్, ఊకంటి యాకుబ్ రెడ్డి, కముటం శ్రీనివాస్, లింగాల పిచ్చయ్య, గందసిరి సోమన్న, దీపక్, కూన భద్రాద్రి, శత కోటి నరేశ్, హరి ఉన్నారు.

సభకు తరలుతున్న బీఆర్ఎస్ నాయకులు

రాత్రి వేళ ల్లో ఇసుక అక్రమ రవాణా

నర్సింహులపేట, మే 18: మండలంలో ఇసుక అక్రమ రవాణా ఆగడంలేదు. కొందరు అధికారులు అక్రమార్కులకు సహకరిస్తుండడం వల్లే ఇసుక దందా యథేచ్ఛగా సాగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మండలంలోని జయపురం, కౌసల్యదేవిపల్లి, బొజ్జన్నపేట, కొమ్ములవంచ గ్రామాల్లోని ఆకేరువాగులోని ఇసుకను రాత్రి అయ్యిందంటే డంపుల వద్దకు తరలిస్తున్నారు. ఈ విషయం సంబంధిత అధికారులకు తెలిసినప్పటికీ పట్టీపట్టనట్లుగా వ్యవరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇసుక అక్రమ రవాణాదారులు రాత్రి వేళల్లో బాలురతో ఇసుక లోడింగ్, ట్రాక్టర్ డ్రైవింగ్ సైతం చేయిస్తున్నట్లు చెబుతున్నారు. తహసీల్దార్ నాగరాజును వివరణ కోరగా ఇసుక తరలింపు అనుమతులు ఎవరికీ ఇవ్వలేదని, అక్రమ రవాణా చేసే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

పుచ్చలపల్లి వర్ధంతిని విజయవంతం చేయాలి

డోర్నకల్, మే 18: కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని విజయవంతం చేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి దాసరి మల్లేశం అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. డోర్నకల్ పట్టణంలో ఉదయం 9గంటలకు రైల్వేస్టేషన్ వద్ద పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి నిర్వహించనున్నట్లు తెలిపారు. నాయకులు హాజరుకావాలని కోరారు.

కూలీలతో మాట్లాడుతున్న భాస్కర్

ఉపాధిహామీ కూలీలకు అసౌకర్యాలు

కేసముద్రం, మే 18: ఉపాధి హామీ పనులు చేస్తున్న చోట కూలీలకు అధికారులు కనీస సౌకర్యాలు కల్పించడంలేదని సీపీఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అమీనాపురంలో సీపీఐ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగునీరు, నీడ కోసం టెంట్ ఏర్పాటు చేయాలన్నారు. ఫస్ట్ ఎయిడ్ బాక్సు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తుండడంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పనిచేసి నెలలు గడిచినా డబ్బులు రావడం లేదని తెలిపారు. సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శి లింగస్వామి, రంజిత్, వెంకటయ్య, సత్యం అశోక్, ఉపేందర్ పాల్గొన్నారు.

సేవలను సద్వినియోగం చేసుకోవాలి

బయ్యారం, మే 18 : బ్యాంక్ మిత్ర పాయింట్లలో పాస్‌బుక్ ప్రింటింగ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని బయ్యారం ఏపీజీవీబీ బ్రాంచ్ మేనేజర్ మనోహర్ అన్నారు. శనివారం మండలంలోని గౌరారంలో బ్యాంక్ మిత్ర పాయింట్‌లో పాస్‌బుక్ ప్రింటింగ్ సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లోని ఖాతాదారులకు సైతం మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో బ్యాంక్‌మిత్ర సెంటర్లలో మైక్రో ఏటీఎం ద్వారా పాస్‌బుక్ ప్రింటింగ్ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఖాతాదారుడు పాస్‌బుక్ సేవలను ఉచితంగా పొందవచ్చని చెప్పారు. కార్యక్రమంలో ఐఆర్ఐఎక్స్ సంస్థ రీజినల్ ఇన్‌చార్జి శోభన్, రంజిత్, బ్రాంచ్ మిత్రలు గంగుల బాయమ్మ, బయ్య మహేశ్, రేక అమని తదితరులు పాల్గొన్నారు.

పాస్‌బుక్ ప్రింటింగ్ సేవలు ప్రారంభిస్తున్న బ్యాంకు మేనేజర్ మనోహర్

చట్టాలపై అవగాహన అవసరం

తొర్రూరు సివిల్ కోర్టు జడ్జి సరిత

పెద్దవంగర, మే 18 : చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని తొర్రూరు కోర్టు సివిల్ జడ్జి ఎం సరిత అన్నారు. శనివారం మండలంలోని వడ్డెకొత్తపల్లిలో న్యాయవిజ్ఞాన సదస్సులో పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఏర్పడినా చట్టపరంగా వ్యవహరించాలన్నారు. చట్టాలను ఎవరూ తమ చేతుల్లోకి తీసుకోవద్దని, న్యాయపరంగా వ్యవహరిస్తూ కోర్టులు, పోలీస్‌స్టేషన్‌లను ఆశ్రయించాలని సూచించారు. ఎలాంటి కేసులు నమోదైనా సామరస్యంగా పరిష్కరించుకోవాలన్నారు. బార్‌అసోసియేట్ ప్రెసిడెంట్ ప్రవీణ్, న్యాయవాదులు రామకృష్ణ, వెంకన్న, ఎస్సై మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తొర్రూరు సివిల్ కోర్టు జడ్జి సరిత

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

కేసముద్రం, మే 18: అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా నాయకుడు శివారపు శ్రీధర్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండు రోజుల క్రితం కురిసిన వర్షానికి మక్కజొన్న, వరి పంటలు నీట మునిగి రైతులు తీవ్రంగా నష్టపోయారని, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడంతో రైతులు కేంద్రాల్లో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం గిడ్డంగులను నిర్మించాలన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ రైతాంగానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. పంటలకు మద్దతు ధర ఇచ్చేలా చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు సరఫరా చేయడంతో రైతుకు పెట్టుబడి తగ్గుతుందని, అప్పుల బారిన పడకుండా ఉంటారని తెలిపారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. తేమ సాకుతో ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తే రైతులతో ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

అడవిదున్న దాడిలో వ్యక్తికి గాయాలు

గాయపడిన యాకూబ్‌పాషా

గూడూరు, మే 18: అడవిదున్న దాడి చేయడంతో వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని మట్టెవాడ అటవీప్రాంతంలో శుక్రవారం జరగ్గా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన సయ్యద్ యాకూబ్‌పాషా (మౌల్‌సాబ్) శుక్రవారం పని నిమిత్తం బైక్‌పై గూడూరు వచ్చి తిరిగి సాయంత్రం ఇంటికి బయల్దేరాడు. మచ్చర్ల శివారు కుమ్రంభీమ్ నగర్ దాటిన తర్వాత కొంతదూరంలో అడవిదున్న అడ్డుగా వచ్చి కొమ్ములతో దాడి చేసింది. దీంతో అతడు కిందపడగా తీవ్ర గాయాలయ్యాయి. శనివారం ఉదయం స్థానిక సీహెచ్‌సీకి బంధువులు తరలించగా వైద్యులు మెరుగైన వైద్యం కోసం మహబూబాబాద్ ఏరియా హాస్పిటల్‌కు రెఫర్ చేశారు.

కాంట్రాక్టర్‌పై చర్య తీసుకోవాలి

దంతాలపల్లి, మే 18: చెరువుకట్ట నాణ్యత లోపంగా నిర్మించడంతో ఇటీవల కురిసిన వర్షానికి కోతకు గురైందని, సదరు కాంట్రాక్టర్‌పై చర్య తీసుకోవాలని బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి చీకటి మహేశ్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని చిన్న చెరువు కట్ట వర్షపు నీటికి కోతకు గురవగా శనివారం ఆయన పరిశీలించారు. దంతాలపల్లి నుంచి కొమ్ములవంచకు ఏర్పాటు చేస్తున్న తారురో